www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 27 ఫిబ్రవరి 2024
5
అన్నమయ్య

రైల్వే అండర్ పాస్ ప్రారంభం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు
మండలంలోని బొజ్జవారిపల్లి పంచాయతీ బంగ్లామిట్ట వద్ద సోమవారం రైల్వే అండర్ పాస్‌ను ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వేస్టేషన్లు,1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు ప్రారంభోత్సవంలో భాగంగా మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్‌పిటిసి రత్నమ్మ, సర్పంచ్‌లు సుబ్బయ్య, గోపి, హరికృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ సిద్దు రాయల్, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ప్రతాప్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

బుజ్జగింపులు.. సంప్రదింపులు

- పోటాపోటీ ఎత్తుగడల్లో వైసిపి, టిడిపి
- 28న సతీష్‌రెడ్డి కార్యకర్తల సమావేశం
- మాజీ ఎమ్మెల్యేలు ద్వారక, రమేష్‌రెడ్డి వైఖరులపై సర్వత్రా చర్చ



ప్రజాశక్తి - కడప ప్రతినిధి
జిల్లాలో బుజ్జగింపుల పర్వం పతాక స్థాయికి చేరుకుంది. రెండ్రోజుల కిందటి నుంచి అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి తనదైన శైలిలో బుజ్జగింపులు, సంప్రదింపులు, చేరికలకు తెరలేపాయి. ప్రధాన నాయకులు మొదలు ద్వితీయశ్రేణి నాయకుల వరకు ఎవరినీ మినహాయించడం లేదు. రెండు నెలల కిందట కడప టిడిపి ఇన్‌ఛార్జి మాధవీరెడ్డి కడప మైనార్టీ నాయకలు అమీర్‌బాబును టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబు దగ్గరికి పిలిపించుకుని బుజ్జగింపులకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. రెండ్రోజుల కిందట వేంపల్లికి చెందిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డితో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నాయకులు సంప్రదింపులకు దిగడం చర్చనీయాంశంగా మారింది. ఆయన ఈ నెల 28న కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బద్వేల్‌లో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కుటుంబీకుల మధ్య నెలకొన్న విభేదాల పరిష్కారానికి చొరవ తీసుకోవడం, తాజాగా జమ్మలమడుగు నియోజకవర్గానికి సంప్రదింపులను, బుజ్జ గింపులను విస్తరించడం గమనార్హం. సోమవారం రాత్రి జమ్మలమడుగు, మైలవరం మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఆయా మండలాలకు చెందిన బిజెపికి చెందిన మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రధాన అనుచరులుగా ముద్ర పడిన నాయకులను వైసిపిలో చేర్చుకునే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు సాగుతుండడం గమనార్హం. అదే జరిగితే పొత్తు ధర్మమనే పేరుతో జమ్మలమడుగు టికెట్‌ను ఆశిస్తున్న బిజెపికి చేరికల అంశం శరాఘాతంగా మారనుంది. టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ టిడిపి టికెట్ రేసులో చివరి వరకు నిలిచిన మాజీ ఎమ్మెల్యేలు గడికోట ద్వారకనాథరెడ్డి, ఆర్.రమేష్‌రెడ్డి ఎటువంటి వైఖరి తీసుకుంటారోననే ఆసక్తి నెలకొంది. ఏదేమైనా ఉమ్మడి కడప జిల్లాలో రాజకీయ సమీకరణలు ఊహించని వేగాన్ని సంతరించుకోవడంతో రాజకీయం రసవత్తరంగా సాగుతోందని చెప్పవచ్చు.

పొదుపుతో ఆర్థిక సాధికారత : జెసి

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి, అధికారులు

ప్రజాశక్తి - రాయచోటి
ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని లాభాలను పొంది ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్‌బిఐ వారి 'ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు – 2024' ప్రచార పోస్టర్లను జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 26 నుంచి మార్చి ఒకటి వరకు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహిస్తారన్నారు. ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారని చెప్పారు. డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు పోటీలు నిర్వహిస్తారు. వీటన్నిటిపై ప్రజలందరూ అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని జెసి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మొండి వైఖరి సరికాదు : యుటిఎఫ్

ఒపిఎస్ బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి
ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాబిర్ ఆక్షేపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వంలో భాగమేనని గుర్తించి వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఒపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండు చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక అలీమా బాద్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణలో 'ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్లెట్'లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హామీలు ఇవ్వని పక్క రాష్ట్రాలు పాత పింఛన్ విధానం వైపు అడుగులు వేస్తుంటే హామీ ఇచ్చిన సిఎం జగన్ ఉద్యోగులను మోసగిస్తుండటం దుర్మార్గమన్నారు. ఓట్ ఫర్ ఒపిఎస్ బుక్ లెట్ ద్వారా సిపిఎస్, జిపిఎస్ విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిగే నష్టాలను తెలియజేస్తూ పెద్దఎత్తున ప్రచారం నిర్వహించి ఉద్యోగ, ఉపాధ్యాయులను చైతన్యవంతులను చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు పోస్ట్‌కార్డు ద్వారా పాత పింఛను అమలు చేయడానికి హామీ ఇవ్వాలని, అలా హామీ ఇచ్చిన వారికే ఉద్యోగ ఉపాధ్యాయుల ఓటు అని ఇప్పటికే పోస్ట్ కార్డులు పంపామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాఫీజుల్లా, రాజా రమేష్, సిపిఎస్ జిల్లా సబ్ కమిటీ సభ్యులు చాన్ బాషా, మండల న్వీనర్ రాజ బాబు, రామ్మోహన్‌రెడ్డి, ఇలియాస్, జగదీష్ మహమ్మద్‌బాష, రహంతుల్లా, రహీంఖాన్, జయన్న నాయక్, రెడ్డిబసయ్య, నరసరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

29న బి.కొత్తకోటలో మెగా జాబ్‌మేళా : జెసి

జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి, అధికారులు

ప్రజాశక్తి-రాయచోటి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 9 గంటలకు బి.కొత్తకోటలోని దిత్య డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తామని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాలో బహుళ జాతీయ 15 కంపెనీలైన ముతూట్ ఫైనాన్స్, గ్రీన్ టెక్, అపోలో ఫార్మసీ, ఐల్ దిక్సన్, గ్లోబివా, కియా మోటార్స్, ఐఫోన్ మాన్యు ఫాక్చరింగ్ లాంటి 15 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో హాజరయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ డిప్లొమా, బి.ఫార్మసీ /ఎంఫార్మసీ, నర్సింగ్ /డిగ్రీ, బి.టెక్, పీజీ, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. 10 వేల నుంచి రూ.30 వరకు వేతనం ఉంటుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫొటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7799587687, 8897776368, 9741432931లలో సంప్రదించా లన్నాపరు. అర్హత కలిగిన అభ్యర్థులు https://skilluniverse.apssdc.inలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, ఐసిడిసి పీడీ శశికళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న స్కూటర్

ముగ్గురు దుర్మరణం

మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు - సరస్వతిపల్లెలో విషాదఛాయలు

గంగాభవాని (ఫైల్ ఫొటో)

కృష్ణబాబు (ఫైల్‌ఫొటో)

వినీత (ఫైల్‌ఫొటో)

చిన్నారి వినీతను ఆస్పత్రికి తీసుకెళుతున్న పోలీసులు, స్థానికులు

ప్రజాశక్తి-రామపురం
మండల పరిధిలోని జాతీయ రహదారిలోని పట్టు పరిశ్రమ పరిశోధన కేంద్రం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి కథనం మేరకు...నిలిచి ఉన్న లారీని మోటర్ బైక్ ఢీకొనడంతో సరస్వతిపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన గంగాభవాని(32), కృష్ణబాబు(22), వినీత(4) మృతి చెందారు. సరస్వతిపల్లి నుంచి రాయచోటికి వెళ్లడానికి మోటర్ బైక్‌పై బయలుదేరారు. పట్టు పరిశ్రమ పరిశోధన కేంద్రం వద్ద నిలిచి ఉన్న లారీని ఎనుకవైపు నుంచి ఢీకొనడంతో మోటర్ బైక్ లారీ కిందికి దూరిపోయింది. కృష్ణబాబు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. గంగాభవాని, వినీతలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా వారిని రాయచోటి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందారు. గంగాభవాని భర్త జీవనోపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లారు. మృతురాలు

కొన ఊపిరితో ఉన్న గంగాభవానిని ఆస్పత్రికి తీసుకెళుతున్న పోలీసులు, స్థానికులు

గంగాభవానికి ముగ్గురు పిల్లలు. వినీత చిన్న కుమార్తె, కృష్ణబాబు బావ కుమారుడు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇంటి వద్ద నుంచి రాయచోటికి బయలుదేరిన వారు గంటలోపే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని వార్త తెలియడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం గ్రామస్తుల వల్ల కాలేదు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాలను టిటిడి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు పరిశీలించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మరొక మహిళ...

పెద్దమండ్యం : మండలంలోని సి.గొల్లపల్లి పంచాయతీ కొలింకాడపల్లి యుపి పాఠశాల సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పర్వాన అనే మహిళ మృతి చెందిందని పోలీసులు తెలిపారు. పెద్దమండ్యం నుంచి రాయచోటికి దోసకాయలు తీసుకువెళుతున్న ఐషర్ వాహనాన్ని చిన్నమండ్యం నుండి కలిచెర్లకు ద్విచక్ర వాహనంలో ముగ్గురు వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనం ఐషర్‌ను ఢీకొనడంతో పర్వాన అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యా శాఖాధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న బెంజిమెన్

కరస్పాండెంట్ చేతివాటంపై విచారించాలి

- ఎయిడెడ్ కళాశాల చైర్మన్ బెంజిమెన్

ప్రజాశక్తి - రాయచోటి : రైల్వేకోడూరులోని హెచ్‌ఎంఎం పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో చేతి వాటం ప్రదర్శిస్తున్న పాఠశాల కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలని సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చ్ ఎడ్యుకేషన్ బోర్డు చైర్మన్ ఎయిడెడ్ కళాశాలల చైర్మన్ బెంజిమెన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌కు, జిల్లా విద్యాశాఖాధికారులకు కరస్పాండెంట్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరులోని హెచ్ ఎంఎం పాఠశాలలో 10 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గతంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఈ నేపథ్యంలో కరస్పాండెంట్ తూతూమంత్రంగా ప్రకటన ఇచ్చి దరఖాస్తు చేసుకున్న అందరికీ కాకుండా కేవలం కొందరికే కాల్ లెటర్స్ పంపి చేతులు దులుపుకున్నారని చెప్పారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న 270 మంది నిరుద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని పేర్కొన్నారు. పైగా గుట్టు చప్పుడు కాకుండా జిల్లాలోని కొందరు విద్యాశాఖాధికారుల సహ కారంతో నియామక తంతును పూర్తిచేయడం ఆశ్చ ర్యానికి గురిచేసిందని వాపో యారు. నిరుద్యోగుల ప్రతిభ ఆధారంగా కాకుండా ఇదివరకే కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేస్తున్న వారి నుండి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని గుట్టు చప్పుడుకాకుండా నియామక ప్రక్రియ చేపట్టడం దారుణమని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి కరస్పాండెంట్ అవినీతిపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

29 నుంచి శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-రామాపురం : మండలంలోని రాచపల్లె గ్రామం, నాయునివారి పల్లె నుంచి ఈనెల 29 నుంచి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వైసిపి మండల కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్‌పిటిసి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాచపల్లె పంచాయతీలోని నాయునివారిపల్లెలో గురువారం ఉదయం పది గంటలకు పూజా కార్యక్రమాలు చేసి ప్రచారం ప్రారంభిస్తారన్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్‌ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై, ప్రచార ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు సమావేశంలో సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, వైసిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి శ్రీధర్ రెడ్డి సత్య యాదవ్ ఉప సర్పంచ్ శివయ్య పాల్గొన్నారు

మద్యపాన నిషేధంపై మాటతప్పిన జగన్ : 'చమర్తి'

రామాపురం : ప్రశ్నపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - రాయచోటి
కల్తీసారా మరణాలు, కల్తీ మద్యం, ప్రజల ఆరోగ్యం దెబ్బతినడం మరణాలు సంభవించడం, ఈరాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే చోటు చేసుకున్నాయని, చీప్ లిక్కర్, కొత్త బ్రాండ్స్‌తో ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని, అనారోగ్యాలతో ఆసుపత్రి పాలయ్యారని, అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్రంలో 4 లక్షల బెల్ట్ షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తపు మాంసాలతో జగన్మోహన్ రెడ్డి వ్యాపారం చేస్తున్నారని మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారని వాపోయారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించడం లేదు సమాధానం చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి కోసమే నగదు పేమెంట్ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం రేట్లను మూడు రేట్లు పెంచి, 52 నెలల తన పరిపాలనలో సుమారు రెండు లక్షల కోట్ల నాసిరకం మద్యం విక్రయించి వాటి ద్వారా లక్షల కోట్లు ఆదాయాన్ని పోగు చేసుకున్నారని విమర్శించారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వం 15 సంవత్సరాల పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ. 4 లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. నాసిరకం మద్యంతో పాటు గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు రాష్ట్రంలో భారీగా పెరిగిపోయాయని తెలిపారు. కార్యక్రమంలో సుండుపల్లె టిడిపి అధ్యక్షులు కళ్ళె రెడ్డప్ప, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, పార్లమెంట్ ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు దప్పేపల్లి చంద్రమౌళి, సుండుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం,పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్, సుండుపల్లి మండల ఐటిడిపి ఛాంపియన్ ఎల్.వి రమణ పాల్గొన్నారు.**రాజంపేట అర్బన్ :** మద్యపానం నిషేధం చేసి ఓట్లు అడగడానికి వస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని, ఈ నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి.. చంద్రబాబు రావాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం రేట్లను 3 రెట్లు పెంచాడని, జగన్ 57 నెలల పాలనలో సుమారు రూ.2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్ష కోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారని, 30 వేలమంది ప్రాణాలు కోల్పోయారన్నారు.

పోలీసుస్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

రామాపురం : ప్రశ్నపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-రామాపురం
మార్చి ఒకటి నుంచి 18 వరకు నిర్వహించబోయే ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు పార్ట్–2 సెంటర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచామని ఆర్‌ఒ రఘురామయ్య, చీఫ్ సూపరింటెండెంట్ కె.డి.ఎం.అప్రోచ్‌బేగం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ మంగళవారం పార్ట్–1, 2 సెంట్లు వస్తాయన్నారు. ప్రస్తుతం వచ్చిన పార్ట్–2 పత్రాలు స్టేషన్‌లో భద్రపరిచామని చెప్పారు. రామాపురం మండలంలో ఆదర్శ పాఠశాలల్లో 428 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని చెప్పారు. ఈ సెంటర్‌లో కస్తూరిబా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, లక్కిరెడ్డిపల్లె జూనియర్ కళాశాలల్లో కస్తూర్బా బాలికల పాఠశాల. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల. లక్కిరెడ్డిపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. **కలకడ:** ప్రశ్నపత్రాలను స్థానిక పోలీస్‌స్టేషన్లో భద్రపరిచినట్లు చీఫ్ సూపర్డెంట్ ఎం.రమణయ్య తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలకు నిర్వహించనున్న పరీక్షలకు గాను రెండవ సెట్ ప్రశ్నాపత్రాలను స్టేషన్లో భద్రపరిచినట్లు తెలిపారు. 12 ప్రశ్నపత్రాలు అయినా మొదటి సంవత్సరం ఆరు ప్రశ్న పత్రాలు, ద్వితీయ సంవత్సరం ఆరో ప్రశ్న పత్రాలు, స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫీసర్ జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

- జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి
ప్రత్యేక శ్రద్ధతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జెసితోపాటు డిఆర్‌ఒ సత్యనారాయణ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్‌ఎల్‌ఎ, రీఓపెనింగ్ లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం ప్రజల నుంచి వారు అర్జీలను స్వీకరించారు.

వాలంటీర్లే సంక్షేమ పథకాల వారధులు : 'మేడా'

మాట్లాడుతున్న మేడా మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి-సుండుపల్లి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరై ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను శాలువా కప్పి, ప్రశంసాపత్రం, మెడల్స్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞులై ఉండాలని చెప్పారు. వాలంటీర్లను సత్కరించి వారికి అవార్డులు అందజేశారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, మండల అధ్యక్షురాలు, జడ్‌పిటిసి, వైసిపి మండల కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, సర్పంచులు, ఎంపిటిసిలు, కో–ఆప్షన్ సభ్యులు, వైపిసి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ పారిజాత

ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి- కలకడ

ఉచిత వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ పారిజాత ఆధ్వర్యంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ప్రారంభించారు. మండల కేంద్రమైన కలకడ తేరుబీధిలో ఎపిఎండిసి నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఉచిత తాగు నీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ముబారక్‌బాషా, సింగిల్ విండో అధ్యక్షులు వెంకట రమణారెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సుల్తాన్, కో-ఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, వైసిపి నాయకులు శవత్ అలీఖాన్, జిలానీబాషా, జిలాని, బయన్న, కుమార్‌రెడ్డి, సెక్రెటరీ దేవేంద్ర, పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఆహ్వానం

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో త్వరలో నిర్వహించబోయే 2024 సాధారణ ఎన్నికలలో బందోబస్తు నిమిత్తం ఆసక్తి గల మాజీ సైనికులు కడప జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఐ.కె. రఘురామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సాధారణ ఎన్నికలలో బందోబస్తు విధులలో పాల్గొనడానికి ఆసక్తి గల మాజీ సైనికుల వివరాలను అందజేయాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు ఆదేశించారన్నారు. ఈ మేరకు ఆసక్తిగల 50 సంవత్సరాల లోపు వయసు ఉన్న మాజీ సైనికులు వెంటనే తమ వివరాలను జిల్లా సైనిక సంక్షేమ అధికారి, కడప వారి కార్యాలయంలో వెంటనే నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన విద్యనభ్యసించి సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు కావాలని విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుకుంట రమేష్ నాయుడు సూచించారు. సోమవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, కొత్త విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని, అప్పుడే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోగలమని తెలియజేశారు. ఇష్టంతో చదివి రానున్న పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతలై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఉచితంగా అందజేశారు. కళాశాల సిబ్బంది రమేష్ నాయుడును శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమణయ్య, శ్రీవిద్య, ప్రసన్నలక్ష్మి, శ్రీనివాసులు, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న రమేష్ నాయుడు

టిడిపి జెండా ఎగురవేయడానికి ప్రణాళిక సిద్ధం

- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు టిడిపి అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు లోకేష్ బాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభ్యర్థుల జాబితా విడుదల చేశారని చెప్పారు. రాయచోటి అభ్యర్థిగా తనను ఎంపిక చేయడం సంతోషం దగ్గర విషయం అన్నారు. త్వరలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం శ్రేణులు ఏవిధంగా ముందుకు వెళ్లాలనే దానిపై ప్రణాళిక రచించనున్నారు. కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. 40 ఏళ్లుగా పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తారో వారికి సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు. **సర్పంచ్, ఎంపిటిసి టిడిపిలో చేరిక** సంబేపల్లి మండలంలోని వైసిపికి చెందిన అడవి కంపల్లి ఎంపిటిసి రామరాజు, దుద్యాల సర్పంచ్ లక్ష్మి దేవి ,ఇతర నాయకులకు రాంప్రసాద్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరు పార్టీలోకి రావడం సంతోషకరమని చెప్పారు. పార్టీ ఆకర్షితులై వైసిపి నుంచి తెలుగుదేశంలో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, అందుకు కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, నాగేశ్వర్ నాయుడు, కాటమయ్య,మాజీ ఎంపిటిసిలు రామరాజు, బలరాం, రామ్మోహన్ రావు, రమేష్,మాజీ కౌన్సిలర్ సుబ్బరాజు, టిడిపి సీనియర్ నాయకులు సహదేవ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేత రాయచోటి

రాయచోటి జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-పీలేరు

బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో రాయచోటి జట్టు విజేతగా నిలిచింది. పీలేరు ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ టీం ద్వారా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ వి.రామ్మోహన్‌రెడ్డి నిర్వహించిన పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం రాత్రి ముగిసాయి. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఇండోర్ స్టేడి యంలో అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు నుంచి వచ్చిన 40 బ్యాడ్మింటన్ జట్ల మధ్య పోటీలు జరిగాయి. పీలేరు-రాయచోటి, సుండుపల్లి-మదనపల్లి జట్ల మధ్య జరిగిన సెమీఫైనల్స్‌లో ప్రథమ స్థానంలో రాయచోటి జట్టు, ద్వితీయ స్థానంలో పీలేరు జట్టు, తృతీయ స్థానంలో సుండుపల్లి జట్టు, నాలుగో స్థానంలో మదనపల్లి జట్టు నిలిచాయి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.ఏడు వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు, చతుర్థ బహుమతి రూ.3 వేలు నగదుతో పాటు ట్రోఫీలు, మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, బరోడా బ్యాంక్ మేనేజర్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, విశ్రాంత హెచ్ఎం రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి, డాక్టర్ మౌర్యరెడ్డి, ఇతర సీనియర్ క్రీడాకారులతో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరుగురు సీనియర్ క్రీడాకారులను సన్మానించి సత్కరించారు. గెలుపొందిన నాలుగు జట్లను నిర్వాహకులు అభినందించారు. చదువుతో పాటు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా : సర్పంచ్

ప్రజాశక్తి-వీరబల్లి

సంగంవాండ్లపల్లి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ సిబ్యాల రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. మండల నాయకులు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి, తాటిగుట్ల సురేంద్రారెడ్డి, కృష్ణయ్య సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, పంచాయతీ సెక్రటరీ పెద్దయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు ఆంజనేయులు, సురేష్, రమణయ్య, ఆదినారాయణ, పద్మావతమ్మ పాల్గొన్నారు.

అర్జీదారులకు అన్నదానం

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

ప్రతి సోమవారమూ జిల్లా కేంద్రమైన రాయచోటిలోని కలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం 49వ వారానికి చేరుకుంది. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు.

ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో రాయశేషయ్య నాయుడు ఆత్మహత్యాయత్నం సంఘటన పైన వీరబల్లి ఎస్ఐపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకార జెఎసి రాష్ట్ర కో-కన్వీనర్ సుంకు రవీంద్ర, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు ఎస్‌పి కృష్ణారావును కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ ప్రవర్తన సరిగ్గా లేదని, ప్రజలు, రైతుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతారని చెప్పారు. గతంలో ఇసుక విషయంతో విలేకర్లతో గొడవ పడ్డారని, తన వద్దకు వచ్చిన విద్యార్థిని కూడా అరేయ్ అని మాట్లాడారని పేర్కొన్నారు. ఎస్ఐపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు, హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తామని చెప్పారు. స్పందించిన ఎస్‌పి విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మదనపల్లి

ఆదివారం రాత్రి బెంగళూరు రోడ్డులోని బార్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు జనసేన పార్టీ కో-కన్వీన గంగారపు రాందాస్ చౌదరి కుటుంబానికి 25 వేలు చొప్పున, మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ రూ.పది వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి తమ దాతృతను చాటుకున్నారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనోగేరాన్ని ఇచ్చినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో జనసేన, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం చేస్తున్న రాందాస్‌చౌదరి, నిస్సార్‌అహ్మద్

పనులు పరిశీలిస్తున్న కమిషనర్, ఎఇ

డ్రెయినేజీ పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి రోడ్డులో జరుగుతున్న డ్రెయినేజీ కాలువల పనులను సోమవారం కమిషనర్ పి.ఆర్.మనోహర్, ఎఇ రాజేంద్ర, ఎమ్మెల్యే పిఎ మస్తాన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్, కాంట్రాక్టర్ రాజన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్, ఎఇ మాట్లాడుతూ డ్రెయినేజీ కాలువలు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యనిస్తున్నారన్నారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కాంట్రాక్టరుకు అన్నివిధాలా తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ సూర్యనారాయణ

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎటువంటి నేరాలకు పాల్పడకూడదని సిఐ సూర్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో పాత కేసులలో ముద్దాయిలైన నిందితులు, సస్పెక్ట్ రౌడీ షీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలవేళ ఎటువంటి గొడవలు, తగాదాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిని మండల రెవెన్యూ అధికారి వద్ద క్రమశిక్షణ చర్యలు నిమిత్తం బైండోవర్ చేస్తామన్నారు. గ్రామాలను ప్రశాంతమైన వాతావరణంలో ఉంచడమే తమ లక్ష్యమన్నారు.

ప్రయివేటు ఆస్పత్రుల రాష్ట్ర అధ్యక్షులుగా సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయివేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్స్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని డాక్టర్ ఎ.వి.సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా డాక్టర్లకు సంబంధించిన ఎన్నో రకాల అసోసియేషన్ విభాగాల్లో సేవలందించానన్నారు. ప్రస్తుతం తాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హార్సిలీహిల్స్ బ్రాంచ్ సెక్రటరీగా, ప్రెసిడెంట్‌గా మూడేళ్ళ చొప్పున, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, అప్నా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అనేక రకాల బాధ్యతలు నిర్వహించానని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలో ఉన్నప్పుడు జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా కూడా పనిచేశానన్నారు. కోవిడ్ సమయంలో డాక్టర్లకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయం చేయడం కొరకు ఐఎంఎ కోవిడ్ 19 స్టేట్ కోఆర్డినేటర్‌గా విశేష సేవలు అందించానని తెలిపారు.ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు, ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ వైద్యరంగంలో విశేష సేవలు అందించడం జరిగిందన్నారు. వైద్య విద్యార్థులకు, ప్రైవేటు గవర్నమెంట్ డాక్టర్లకు సంబంధించిన అనేక రకాలైన సమస్యలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సమస్యల సాధనకు చేసే ఉద్యమాలలో వైద్య రంగంలో నిర్మాణాత్మకమైన సమూలమైన మార్పుల కోసం ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నానని తెలిపారు. ఈ సేవలకు గుర్తింపుగా,తనకు అవకాశం కల్పించి బాధ్యతలు అప్పగించారన్నారు. నేడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నర్సింగ్ హోమ్స్ యజమానులు డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారన్నారు.

ఎన్నికల ముందు జగన్ నీళ్ల డ్రామా : 'నల్లారి'

ప్రజాశక్తి-కలికిరి

జగన్ కుట్ర రాజకీయాలు కుప్పంలో చెల్లుబాటు కావని ఎన్నికలకు ముందు నీళ్ల డ్రామా ఆడటానికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుప్పంకు వచ్చాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి విమర్శించారు. కుప్పంలో నిర్వహించిన సిద్ధం సభలో ముఖ్యమంత్రి ప్రతిపక్షంపై చేసిన విమర్శలకు ఆయన ఘాటుగా సమాధానం ఇచ్చాడు. సోమవారం ఆయన నగిరిపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందింది చంద్రబాబు హయాంలోనే అని, జగన్మోహన్‌రెడ్డి హయాంలో అరాచకం అవినీతి రౌడీయిజం రాజ్యం ఏది అని అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలని ప్రశ్నించారు. 13 శాతం కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తికి 5 ఏళ్లు తీసుకున్న జగన్ ఎన్నికల ముందు డ్రామాలు చేస్తున్నాడని, కాలువలో చెంబుడు నీళ్లు పెట్టి ఫోటోలు దిగేందుకు పడిన ప్రయాసతో జగన్ నవ్వుల పాలు అయ్యాడని విమర్శించారు. జగన్‌ను నేడు పులివెందుల ప్రజలు కూడా నమ్మడం లేదని ఇక కుప్పం ప్రజలు ఎందుకు నమ్ముతారని ప్రశ్నించాడు. పులివెందులలో నీళ్లివ్వలేక పంటలు ఎండబెట్టిన జగన్ కప్పంలో నీళ్లంటూ షో చేస్తున్నాడని, సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే బాధితులను ఆదుకోని నువ్వు కుప్పాన్ని ఉద్ధరిస్తావా అని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు రాయలేని జగన్ ప్రాజెక్టులు కడతాను నీళ్లు ఇచ్చాను అంటే ప్రజలు నమ్మరని తెలిపారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హతే జగన్‌కు లేదన్నారు. బాబాయి హత్యపై 5 ఏళ్లుగా సమాధానం చెప్పలేని జగన్ కుప్పం వెళ్లి హత్యా రాజకీయాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. కులాల కుంపట్లను రాజేసే నీచపు రాజకీయాలు మొదలు పెట్టాడని విమర్శించారు.

క్రైం కార్నర్

పోలీసుల అదుపుతో మద్యం విక్రయిస్తున్న నిందితులు

కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - బి.కొత్తకోట : అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని బడికాయలపల్లి పంచాయతీ, బార్డర్ చెక్ పోస్ట్‌లో ఆదివారం రాత్రి ఒక ఆటోలో మునీర్, అజిత్సాబ్, గౌనుపల్లి, శ్రీనివాసపురం తాలూకా, కోలార్ జిల్లా, కర్ణాటకకు చెందిన ఇద్దరు ఆటోలో 480 మద్యం ప్యాకెట్లను తీసుకొస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఆటోను సీజ్ చేశామన్నారు.

రాయచోటి పురపాలక సంఘం

బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.5052/ఎ1/2019 తేది: 26.02.2024

2024-2025 సం॥నకు అనగా తేది:01.04.2024 నుండి తేది:31.03.2025 అంత్యమగు వరకు దినసరి కూరగాయల మార్కెట్టు మరియు టౌన్ గేటుకు సంబంధించిన ఫీజులు మరియు గేట్లు వసూలు చేసుకునే గుత్త హక్కు తేది:05.03.2024న మంగళవారము ఉ11.00 గం॥లకు మున్సిపల్ ఆఫీసు నందు కమీషనరు వారిచే గాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. ఈ వేలము 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలటీల చట్టము మరియు విధులు వేలపు ప్రకటనలోని షరతులు మరియు ఆస్తుల షెడ్యూలుకు లోబడి వుండును. గుత్తల వేలముల పాట విడివిడిగా వేయబడును. ధరవత్తు బ్యాంకు డి.డి. / నగదు / డిపాజిట్ రూపములో చెల్లించి వేలములో పాల్గొను వారు. ఈ ప్రకటన షరతులకు లోబడి వేలము నందు పాల్గొనవలెను. వేలములలో పాల్గొనువారు వేలమునకు ముందు వేలపు షరతులు పూర్తిగా అంగీకరించినట్లు వ్రాతమూలకముగా కమీషనరు గారికి తెలుపవలెను. వేలమునకు ముందుగా పాటదారులు ఈ క్రింద తెలిపిన మొత్తము వేలపు డిపాజిట్లు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను మరియు డిపాజిట్ చెల్లింపు, సాల్వెన్సీ ధృవపత్రములు, ఆస్తి తాలుకా ధృవపత్రములు మరియు ఇ.సి. నకళ్ళు అటెస్టేషన్‌తో తేది: 04.03.2024 సా॥5.00 లోపల కార్యాలయమునకు సమర్పించవలెను మరియు ఆ రోజే సదరు ధృవపత్రములను పరిశీలించబడును. ధృవపత్రములు ఎవరి పేరు మీద వున్నవో వారు మాత్రమే వేలము పాటలో పాల్గొనవలెయును. తదుపరి సమాచార నిమిత్తము కార్యాలయము పనిచేయువేళలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వారితో సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది.

వ. నెం.	గుత్త వివరములు	గుత్త కాలపరిమితి	ధరావత్తు డి.డి./నగదు	కమీషనరు/మండల రెవెన్యూ అధికారి గారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ పత్రము
1	దినసరి కూరగాయల మార్కెటు	01.04.2024 నుండి 31.03.2025 వరకు	రూ॥2,00,000/-లు	రూ॥3,00,000/-లు
2	టౌన్ గేట్లు		రూ॥1,00,000/-లు	రూ॥2,00,000/-లు

మార్కెటు గుత్త వేలములో హెచ్చుపాట భాయపరిచిన తదుపరి గుత్తదారులు గుత్తకాలపు 3 మాసముల గుత్తకు సమానమైన మొత్తమునకు ధరవత్తు చెల్లించవలెను. మిగిలిన 9 మాసముల గుత్త మొత్తమునకు స్థానిక రికగ్నైజ్డ్ బ్యాంకువారి హెచ్చు పాట మొత్తమునకు బ్యాంకు గ్యారెంటి, ఈ కార్యాలయపు ఉత్తర్వులు అందిన 7 దినముల లోపల సమర్పించవలెను. సదరు బ్యాంకు గ్యారెంటి అప్పగించిన తదుపరి మాత్రమే మార్కెట్టు గుత్త వసూలు చేయుటకు అనుమతించబడును మరియు గుత్తదారులు తమ సొంత ఖర్చులతో 7 రోజుల లోపల సబ్ రిజిష్టరువారి కార్యాలయములో గుత్త అగ్రిమెంటును రిజిష్టరు చేయించుకొని కార్యాలయమునకు సమర్పించవలెను.

కమీషనరు
రాయచోటి పురపాలక సంఘం

నోటు: 1) సర్వీసు ట్యాక్స్ రూల్సు 1994 మేరకు ఉతిర్ణుడైన పాటదారులు గుత్త మొత్తము పై రూ॥15.00% అదనముగా సర్వీసు ట్యాక్స్ లేదా జి.యస్.టి. 18%(జి.యస్.టి. యాక్టు, 16/2017) మేరకు ఈ కార్యాలయమునకు చెల్లించవలెను.
2) వేలము పాటలో పాల్గొనవారు పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు వుండరాదు. అట్లు ఏవైన బకాయిలు వున్నచో వారు పాటలో పాల్గొనరాదు. అట్లు తప్పిన యెడల సదరు పాటదారులు అనర్హులుగా గుర్తించబడును.
3) మున్సిపల్ కమీషనరు / మండల రెవెన్యూ అధికారిచే పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్లు మాత్రమే వేలమునకు ముందు రోజు కార్యాలయమునకు సమర్పించవలెను.
4) వేలము పాట రద్దుపరచుటకుగానీ, వాయిదా వేయుటకుగానీ, కమీషనరుగారికి పూర్తి అధికారము కలదు.
5) వేలము నందు పాల్గొను వారు పాస్పోర్టు సైజ్ ఫోటో మరియు అడ్రస్సు గెజిటెడ్ ఆఫీసరుచే అటెస్టెడ్ చేయించి సమర్పించవలెను
6) వేలము పాటలో అర్హత పొందిన వారు 7 రోజుల లోపల జి.యస్.టి. రిజిస్ట్రేషన్ నెంబరు సమర్పించవలెను.
7) డిపాజిట్టు చెల్లించి వేలముపాటలో పాల్గొని, గుత్తను పొందిన గుత్తదారులు, గుత్తను నిరాకరించిన యెడల, గెజిట్ లోని షరతుల మేరకు డిపాజిట్ ను వాపసు చేయబడదు.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

HMOP. No. 126 of 2022

వై.భాస్కర్. ...పిటిషనర్

Vs

బి.తులసి. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్‌నకు నోటీసు

రెస్పాండెంట్ :
బి.తులసి, W/o వై.భాస్కర్, D/o లేట్ ఆనంద్, R/at 102, E రామిరెడ్డిగారిపల్లి, పులిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కేసును 07.03.2024వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 07.03.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియ జేయడమైనది.

//By Order of Court//
ఎ.వి.బాలసుబ్రమణ్యం, B.Com.,B.L.,
న్యాయవాది,
పీలేరు.

MATTER FOR PUBLICATION
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR
AT :: CHITTOOR
ARC.No. 66 OF 2019

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer ...Disputant
AND
A. Nirmala (died) & others ...Opponents

SUMMONS TO OPPONENTS NO. 6
To
6. A. Kavitha, D/o Late A. Suresh Babu, residing at D.No. 4-83, Chalapathi Colony, Madanapalli, Annamayya District.
Madam,
Please take notice that the above case is posted to 16-03-2024 for your appearance. You may appear either in person or through an advocate on **16-03-2024** at **10.30** A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 16-03-2024

Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE
TIRUPATI

పల్స్ పోలియోను విజయవంతం చేయండి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా వ్యాప్తంగా మార్చి 3న చేపట్టే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మార్చి 3, 4, 5వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా చేపట్టే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంబంధిత శాఖలన్నీ సమన్వయంగా కృషిచేసి విజయవంతం చేయాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతంలో అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కె.కొండయ్య, డిఐఒ డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1602 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మార్చి మూడవ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,93,946 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర?యించడం జరిగిందన్నారు. హైరిస్కు ప్రాంతాలైన ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, సంచార జాతులు నివసించే ప్రాంతాలలోని పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పోలియో చుక్కలు వేయించేలా సంబంధిత శాఖలన్నీ సహకరించాలని కోరారు. 46 మొబైల్ పోలింగ్ కేంద్రాలు, 45 ట్రాన్సిట్ పాయింట్లలో 161 రూట్ సూపర్వైజర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి మూడో తేదీ పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లల నిమిత్తం మార్చి 4, 5 తేదీలలో అంగన్వాడి, ఆశా సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.అనంతరం పల్స్ పోలియో పోస్టర్లను జేసి ఆవిష్కరించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు స్వస్తి పలుకుదాం : టిడిపి

ప్రజాశక్తి-పీలేరు

జన హితం పట్టని జగన్మోహన్‌రెడ్డి పాలనకు స్వస్తి పలికి, తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పీలేరు పట్టణం, రత్నం స్కూల్, కొత్తపల్లి రోడ్డు, రాజీవ్ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో టిడిపి, జనసేన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా పేద ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో గొప్ప చదువులు చదివించిన ఘనత టిడిపి దేన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

పేరు మార్పు

షేక్.రుబియ భర్త షేక్ సయ్యద్ బాషా, ఆర్/అట్ గర్నిమిట్ట, కంభంవారి పల్లి,అన్నమయ్య జిల్లా. ఆంధ్రప్రదేశ్. పాస్‌పోర్ట్ నెంబర్. హెచ్. 2252595ను 29-12-2008 హైదరాబాద్ నుండి జారీ చేయబడి 28-12- 2018 వరకు గడువు ఉన్నది. ఐతే నా పేరును పఠాన్ మస్తాని (పాత పేరు)ను షేక్ రుబియ (కొత్త పేరు)తో పాటు అడ్రస్ పెద్దకమ్మిరెడ్డిగారిపల్లి, నూతనకాల్వ, కె.వి. పల్లి మండలం, (చిత్తూరు జిల్లా) అన్నమయ్య జిల్లా నందు నివసిస్తూ ఉన్నాను అయితే తన పాత పేరుకు(పఠాన్ మస్తాని) బదులుగా ఇకపై నేను జరిపే అన్ని లావాదేవీలు నా యొక్క కొత్త పేరు అయినా షేక్. రుబియ పైననే జరుపుతానని తెలియజేస్తున్నాను.